క్లుప్తంగా

దేవాలయంలో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం శివారులోని స్వయంభు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం తన సొంత ఖర్చులతో అన్నదాన వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల అటెండర్ వెంకన్నకు నివాళి

చిలుకూరు : మండలంలోని కొండాపురం ప్రాథమిక పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న పిల్లుట్ల వెంకన్న (50) శనివారం ఆనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఆయన మృతదేహాన్ని ఎంఈఓ గురవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురగాని లింగయ్య, ఉపాధ్యాయుడు ఓరుగంటి నాగేశ్వరరావు, ఎమ్మార్సీ సిబ్బంది విజయనిర్మల, కవిత, తేజ, స్పందన, తదితర ఉపాధ్యాయులు నివాళులర్పించారు. అంతకముందు వెంకన్న కుటుంబ సభ్యులకు ఎంఈఓ ఆర్థిక సాయం అందజేశారు.

రామ్మూర్తి గౌడ్ మృతి తీరని లోటు


రామ్మూర్తిగౌడ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యరగాని నాగన్న

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన పెద్దగౌడ్, గౌడ సంఘ నేత సోమగాని రామ్మూర్తి గౌడ్ మృతి తీరని లోటని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో మృతి చెందిన రామ్మూర్తి గౌడ్ మృతదేహాన్ని శనివారం సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, మండల అధ్యక్షుడు ముక్కంటి, సోమగాని వీరన్నగౌడ్, పాల్గొన్నారు.

మరుజన్మకు మరో అవకాశం అవయవదానం


అంగీకార పత్రం అందజేస్తున్న దాత

సూర్యాపేట : మరుజన్మకు మరో అవకాశం అవయవదానం అని స్పందన శరీర అవయవదాన సంస్థ నిర్వాహకులు తెలిపారు. శనివారం సూర్యాపేటకు చెందిన విశ్రాంత బ్యాంకు మేనేజర్ యానాల యాదగిరి రెడ్డి, మల్లీశ్వరి దంపతులు అవయవదాన అంగీకార పత్రాన్ని స్పందన సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా స్పందన అవయవదాన సంస్థ గౌరవాధ్యక్షుడు, సామాజికవేత్త గుండా రమేష్, అధ్యక్ష, కార్యదర్శులు జి.రమేష్, మిట్టకోల కోటయ్య మాట్లాడుతూ వారిని అభినందించారు.

6న కంటి వైద్యశిబిరం

భానుపురి : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 6న వరంగల్‌కు చెందిన శరత్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్‌రెడ్డి, సుధగాని నాగేశ్వరరావు శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆరోగ్యశ్రీ కార్డుదారులు, జర్నలిస్టులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షల అనంతరం ఎవరికైనా ఆపరేషన్లు అవసరమైతే ఉచితంగానే చేయనున్నట్లు తెలిపారు.

చట్టప్రకారం సమాచారం అందించాలి

అర్వపల్లి : సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తుదారులకు నిబంధనల మేరకు సమాచారం అందించాలని ఎంపీడీఓ గోపి కోరారు. ఆదివారం నుంచి ఈ నెల 12 వరకు జరిగే సమాచార హక్కు చట్టం వారోత్సవాల విజయవంతానికై శనివారం స్థానిక కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమాచారం హక్కు చట్టం తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ రామకృష్ణ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు నర్సింహరాజు, శిల్పి క, సీఓలు సంతోష, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మోక్షమెప్పుడో..

- అధ్వానంగా చిలుకూరు – ఆర్లెగూడెం మట్టి రోడ్డు
- ఇరువైపులా ఆక్రమణలతో తగ్గిన రోడ్డు వెడల్పు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, రైతులు


అధ్వానంగా ఉన్న చిలుకూరు- ఆర్లెగూడెం రోడ్డు


చిలుకూరు చెరువు వద్ద రోడ్డు దుస్థితి

చిలుకూరు : మండల కేంద్రం నుంచి ఆర్లెగూడెం, కొత్త కొండాపురం రహదారి అధ్వానంగా తయారైంది. సుమారుగా మూడు కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డులో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు పక్కన ఆక్రమణలకు గురికావడంతో రోడ్డు వెడల్పు తగ్గింది. ఎదురెదురుగా రెండు వాహనాలు వస్తే కనీసం వెళ్లలేని పరిస్థితి ఉంది. ఎదురుగా రైతులకు సంబంధించిన రెండు ట్రాక్టర్లు వస్తే పరిస్థితి ఇంకా చెప్పనక్కర్లేదు. రోడ్డు మొత్తం కంకర తేలి ప్రమాదకరంగా తయారైంది. ఈ రోడ్డు మండల కేంద్రం చిలుకూరు నుంచి ఆర్లెగూడెం, కొత్త కొండాపురం మీదుగా ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ మీదుగా పాత కొండాపురం, మాధవగూడెం గ్రామాలకు వెళ్లొచ్చు.

ఇబ్బందుల్లో రైతులు..

ఈ రోడ్డు మొత్తం చిలుకూరు, ఆర్లెగూడెం, పాత కొండాపురం గ్రామాలకు చెందిన రైతుల పొలాలు ఉంటాయి. నిత్యం ఈ రోడ్డుపైనుంచి వందల మంది రైతులు తమ పొలాలకు వెళ్తుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో రైతులు మందుకట్టలు, గడ్డి మొపుల తీసుకొని పోవడానికి కనీసం ద్విచక్ర వాహనం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వరి నాట్లు, వరి కోతల సమయంలో ట్రాక్టర్లు, వరి కోత మిషన్లు పోవాలంటే మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు పొడువునా పొలాలే ఉండడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు మరమ్మతుల కోసం పలుమార్లు విన్నవించినా నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ రోడ్డును బీటీగా మార్చాలని రైతులు కోరుతున్నారు.

బీటీ రోడ్డు వేయాలి



చిలుకూరు నుంచి పాత కొండాపురం, ఆర్లెగూడెం వరకు రోడ్డు మొత్తం అధ్వానంగా ఉంది. ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డుకు మరమ్మతులు చేయాలని పలువురు అధికారులకు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు. తక్షణమే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి.

– పిల్లుట్ల రమేష్, రైతు, చిలుకూరు

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలి

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు హుజూర్‌నగర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల ఎంపికలో ఏకాభిప్రాయం తీసుకురావడం, సరైన రీతిలో ఎన్నికల ప్రచారం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు దిశగా ప్రయత్నాలు చేసేందుకు ఈ ఎన్నికల సమన్వయ పనిచేస్తుందని తెలిపారు. కమిటీ కన్వీనర్‌గా సీహెచ్ వీరారెడ్డి, సభ్యులుగా ఈడ్పుగంటి సుబ్బారావు, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, యరగాని నాగన్నగౌడ్, గూడెపు శ్రీనివాస్, అంజనపల్లి సుదర్శన్, దొంగరి సత్యనారాయణ, ముడెం గోపిరెడ్డి ఉంటారని వారు చెప్పారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఏకాభిప్రాయం తీసుకురావడానికి కమిటీ కృషి చేస్తుందని అది సాధ్యం కానప్పుడు ప్రతిపాదిత అభ్యర్థుల పేర్లను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పంపించనున్నట్లు తెలిపారు.

అందుబాటులో ఉండే అభ్యర్థులను గెలిపించాలి


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి : సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ, మండల అభివృద్ధికి పనిచేసే నాయకులను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని రంగాపురంలో నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశవాదులను, అవినీతిపరులను ఓడించాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సీపీఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. సీపీఐ అభ్యర్థులు గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. ప్రజలు సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, పోటు కృష్ణబాబు, పోటు చింటు, తిరగమళ్ల కిరణ్, సిల్వ, అనిల్, శ్రీను, శౌరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న బొల్లం మల్లయ్యయాదవ్

మోతె : సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ ఊరి గ్రామ శాఖ వారు ఆ ఊరిలోనే అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలన్నారు.పలు పార్టీ నుంచి వచ్చిన కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకొని వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మోతె బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, ఏలూరి వెంకటేశ్వర రావు, నూకల యుగంధర్‌రెడ్డి, మద్ది మధు సూదన్ రెడ్డి, కాకి సురేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర


హుజూర్‌నగర్ : దుర్గామాత శోభాయాత్రలో నిర్వాహకులు, భక్తులు


మఠంపల్లి : యాతవాకిల్లలో శోభాయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి శోభాయాత్ర శనివారం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు గడ్డంవీరయ్య, జక్కుల గురువయ్య, బండి వెంకటరెడ్డి, కుక్కలనాగరాజు, బైరిబాలు, కీసరివెంకన్న, బుడిగకాశయ్య, వెంకన్న, గురువయ్య, శ్రీను, సతీష్, లింగయ్య, హాసన్, గోపి, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి శోభాయాత్ర

నేరేడుచర్ల : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల శ్రీ విజయదుర్గ ఆలయంలో ప్రతిష్ఠించిన కనకదుర్గ అమ్మవారికి శనివారం శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మొలుగు శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవారికి శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం ప్రధాన కూడల్లో నాగుపాము, తాటిచెట్టు, ఈత చెట్టు, మల్లెపందిరి వంటి ఆకృత్యుల్లో బాణాసంచాలు పేల్చడంతో ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


నేరేడుచర్లలో..

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

మేళ్లచెరువు : దేవీశరన్నవరాత్రులు ముగిసాయి. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తొమ్మిదో రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం ఆనందోత్సవాల మధ్యకోలాటం డప్పుల వాయిద్యాలతో ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


మేళ్లచెరువు : శోభాయాత్రలో వివిధ వేషధారణలో..

హుజూర్‌నగర్ : శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర శనివారం హుజూర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారిని మేళతాళాలతో ఘనంగా ఊరేగించి కృష్ణానదిలో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ల చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్


హుజూర్‌నగర్ : నిందితులతో సీఐ చరమందరాజు, ఎస్ఐ మోహన్‌బాబు, కానిస్టేబుళ్లు

హుజూర్‌నగర్ : విద్యుత్ మోటార్ల చోరీకి పాల్పడ్డ ఇద్దరిని హుజూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సీఐ చరమంద రాజు కేసు వివరాలను వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ప్రతి రోజు మాదిరిగానే ఈ రోజు కూడా ఎస్ఐ మోహన్ బాబు తన సిబ్బందితో కలిసి పట్టణ పరిధిలోని మఠంపల్లి క్రాస్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఇంతలో ఇద్దరు వ్యక్తులు మారుతి సుజికి వ్యానులో వచ్చి పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా మండలంలోని వేపల సింగారానికి చెందిన సంగిశెట్టి నరేష్, శ్రీరాముల నాగచారిగా తేలింది. రెండు రోజుల క్రితం పట్టణ శివారులోని చలువాది నరింసంహారావు పొలంలో 5హెచ్‌పీ మోటార్‌ను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. దీంతో వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 5 హెచ్‌పీ మోటార్, దొంగతనానికి ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న ఎస్ఐ మోహన్‌బాబు, సిబ్బందిని సీఐ అభినందించారు.

రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని వినతి

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో అదనంగా మరో రేషన్ దుకాణం ఏర్పాటు చే యాలని కోరుతూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. తిమ్మాపురం క్రాస్‌రోడ్డు, జ్యోతులనగర్ గ్రామాల ప్రజలు 3కి.మీ దూరంలోని తిమ్మాపురం గ్రామానికి బియ్యం కోసం నడిచి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. దీంతో ప్రతినెలా ఎన్నో వ్య య ప్రయాసలకు గురికావాల్సి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కూర శంకర్, బింగి రవి, బూర్గుల రాంబాబు, వేముల సత్తయ్య, కోనేటి రవి, శ్రీకాంత్, రవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

'పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిద్దాం'


మాట్లాడుతున్న ప్రజా చైతన్యవేదిక కన్వీనర్ చిన్న

కోదాడ : మానవీయ విలువలను మంటగలుపుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను మానవ సమాజం ముక్తకంఠంతో ఖండించాలని ప్రజాచైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని కోరారు. శనివారం కోదాడలోని ఎంఎస్ కళాశాలలో నిర్వహించిన పాలస్తీనా సంఘీభావ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమెరికా అండతో పాలస్తీనా ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఇజ్రాయిల్ చర్యలను ఖండించాలని కోరారు.ఇజ్రాయిల్ చర్యలకు నిరసనగా ఈ నెల 10న కోదాడలోని రంగా థియేటర్ సెంటర్ నుంచి గాంధీ పార్కు వరకు నిర్వహించే శాంతిర్యాలీలో పట్టణవాసులు అధిక సంఖ్యలో పాల్గొని తోటి మానవులకు అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో ముఫ్తీఅతహర్, పందిరి నాగిరెడ్డి, ఎస్.కె. నయీం, ఎండీ నిజాముద్దీన్, కర్ల సుందర్ బాబు, షేక్ ఆరీఫ్‌పాష, దస్తగిరి, షేక్.ఖాసీం, వక్కంతుల నరసింహారావు, ఉదయగిరి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న మాదిగ బలగం సభ్యులు

మోతె : మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో చాట్ల శైలజ ఇటీవల మృతిచెందింది. శనివారం రావిపహాడ్ అంబేడ్కర్ చైతన్య యువజన సంఘం సభ్యులు ఆమె దశ దిన కర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు రూ.39వేల ఆర్థిక సాయం, రెండు క్వింటాళ్ల బియ్యం వారు అందజేశారు. అనంతరం రావిపహాడ్ మాదిగ బలగం సభ్యులు మాట్లాడుతూ శైలజ అకాల మృతి వారి కుటుంబానికి తీరని లోటన్నారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శైలజ భర్త చాట్ల బుచ్చిబాబు, వారి కుటుంబ సభ్యులు చాట్ల మధుబాబు, చాట్ల చంటి, అంబేడ్కర్ యూత్ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో పనిచేస్తేనే మంచి గుర్తింపు


బదిలీపై వెళ్తున్న హోంగార్డులను సన్మానిస్తున్న ఎస్ఐ రవీందర్‌నాయక్, కానిస్టేబుళ్లు

నేరేడుచర్ల : విధి నిర్వహణలో పట్టుదలతో పనిచేస్తే సమాజంలోనే మంచి గుర్తింపు వస్తుందని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో హోంగార్డులుగా పని చేస్తూ బదిలీపై వెళ్తున్న వారిని పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వహించిప్పుడే సమాజ సేవకు ఎంతతో దోహపడతారన్నారు. ఉద్యోగులకు బదిలీలు అనేది సహజమని, ఎక్కడ పని చేసినా కూడా మంచి గుర్తింపును తెచ్చుకోవాలన్నారు. బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్, నాగరాజు, ఏడుకొండలు, హాతీరాం, ఎండీ అన్వర్‌లను తోటి సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు రాములు, సురేందర్, సిబ్బంది సురేష్, నాగరాజు,. హనుమ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలతో రైతులకు మేలు


ట్రాక్టర్ షోరూంలో రైతులతో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్

తిరుమలగిరి : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో రైతులకు, చిరు వ్యాపారులకు, యువతకు ఎంతో మేలు జరుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం తిరుమలగిరిలోని ట్రాక్టర్ షోరూంలో రైతులతో మాట్లాడారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక రంగం బలోపేతం అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, చిరు వ్యాపారులకు ఎంతో మేలు చేస్తోందని అన్నారు. సాధారణ పౌరులపై భారం తగ్గుతుందని తెలిపారు. రైతులకు, వ్యవసాయ యంత్ర పరికరాలు, ఇతర వస్తువులపై గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతానికి తగ్గించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, మన్మథరెడ్డి, కడియం కళ్యాణ్, దండ శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, దీన్‌దయాళ్, తదితరులు పాల్గొన్నారు.

దామన్నా.. ఇక సెలవు


తుంగతుర్తిలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డిని కడసారి చూసేందుకు తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు


దామోదర్ రెడ్డి అంత్యక్రియల వద్ద టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు


పార్థివదేహం వద్ద సర్వోత్తమ్ రెడ్డి, రోదిస్తున్న ఆర్డీఆర్ మనవడు


నివాళులర్పిస్తున్న ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సామేల్, బీఎల్ఆర్, వీరేశం


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, సామేల్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న


దామోదర్ రెడ్డి చితి..